18 వ వసంతంలోకి
సూర్య దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు 11







## గణేష్ నిమజ్జనానికి 122 చోట్ల

# వాటర్ క్యాంపులు

- జలమండలి 35 లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో
- అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. నేడు గణేష్ నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఆయన డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలతో సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. గణపతి నిమజ్జనం కోసం 122 వాటర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో గణేష్ శోభయాత్ర జరిగే దారి వెంట ఆయా ప్రాంతాలతో పాటు.. ట్యాంక్ బండ్, డా.బీఆర్. అంబేడ్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మొత్తం 35 లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఇవే కాకుండా.. అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందిస్తామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా.. సేవలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నోడల్, రూట్ అధికారుల నియామకం** వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాల నిర్వహణ, పర్యవేక్షణ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారుల్ని నియమించినట్లు ఎండీ తెలిపారు. అంతే కాకుండా.. ఏరియాకు ఒక రూట్ ఆఫీసర్ ను సైతం నియమించినట్లు పేర్కొన్నారు. రానున్న 72 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్లోరిన్ లెవెల్స్ పరీక్షించాలన్నారు. భక్తుల రద్దీని బట్టి తాగునీటి వసతి కల్పించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు.. అవసరమైన సమయాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా.. ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సివర్ జెట్టింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు రాకుండా.. పోలీసు, జీహెచ్‌ఎంసీ, నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అటు మిలాద్ ఉన్ నబీ పండగకు ఏర్పాట్లపైనా ఎండీ సమీక్షించారు.

## గణనాథునికి

# ప్రత్యేక పూజలు

**బిఎన్‌రెడ్డినగర్ గణేష్ మండపాలను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్‌డివిజన్ పరిధిలో సాహెబ్‌నగర్ క్రిస్టల్ విల్లాస్ నందు కాలనీ వాసులుఏర్పాటు చేసిన గణనాధుడి వద్దకు శ్రీ కాంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌లు విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రి తుమ్మలతో పాటు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, క్రిస్టల్ విల్లాస్ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, సామ జయశంకర్‌గౌడ్, అశోక్‌రెడ్డి, పి.వి.వి సత్యనారాయణ, అంజిరెడ్డి, వీరాస్వామి, రాకేష్‌రెడ్డి, వినీత్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, శ్యాంసుందర్, సాగర్ కలాల్, జావీద్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన గుంత మరమ్మతు పనులు పూర్తి చేయాలి

## మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో రోడ్డు కుంగి అకస్మాత్తుగా ఏర్పడిన భారీ గుంతను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ ,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ ఓపెన్ నాలలోని నీరు డ్రైనేజి మ్యాన్ హోల్ లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో భారీ గుంత ఏర్పడినది అని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని,వాహన దారులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గుంత వైపు వెళ్లకుండా గుంత చుట్టూ రక్షణ

మిగతా 2లో



## అభ్యాస ఫలితాలను వృద్ధి చేసేందుకు రీడ్-ఎ-థాన్‌ను ప్రారంభించిన, యూఎస్ మిషన్ ఇండియా- రూమ్ టు ఇండియా




హైదరాబాద్, మేజర్ న్యూస్: నేడు రూమ్ టు రీడ్ ఇండియా, యూఎస్ మిషన్ ఇండియా దేశవ్యాప్తం రీడ్-ఎ-థాన్‌ను ప్రారంభించాయి. ఈ రెండు సంస్థల భాగస్వామ్య కార్యక్రమంలో పది రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, ఢిల్లీ, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ ,ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్ లలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘాలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కార్పొరేషన్ల నుంచి ప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభ అభ్యాసం, అక్షరాస్యత ఫలితాలను అభివృద్ధి చేసేందుకు ఈ రెండు సంస్థలు ఒక్క తాటిపైకి వచ్చి ఈ ప్రయత్నాన్ని చేపట్టాయి. యూఎస్ ప్రభుత్వం, యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల ను భవిష్యత్తుకు పునాది నైపుణ్యాలతో సన్నద్ధం చేసేందుకు రూమ్ టు రీడ్తో భాగస్వామి కావడం గర్వంగా ఉంది. పాఠశాలలు, సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో విద్యార్థుల పఠనం ప్రారంభ అభ్యాసానికి తమ మద్దతును చూపించేందుకు విభిన్న వాటాదారులకు రీడ్-ఎ-థాన్ ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది. ఈ ఏడాది రీడ్-ఎ-థాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్లో ఏకకాలంలో చదివినందుకు కొత్త రికార్డును నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుంది. యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ యాక్టింగ్ మిషన్ డైరెక్టర్ డాక్టర్. అలెగ్జాండ్రియా హుర్టా న్యూ ఢిల్లీలో నిర్వహించిన రీడ్-ఎ-థాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, విద్య అనేది శ్రేయస్సు పునాదిగా ఉంటుంది. గ్లోబల్ డెవలప్మెంట్ గోల్స్ను ముందుకు తీసుకు వెళ్లడానికి యునైటెడ్ స్టేట్స్ భారతదేశంతో భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నందున, యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్,మిలియన్ల మంది విద్యార్థులను భవిష్యత్తుకు పునాది నైపుణ్యాలతో సన్నద్ధం చేసేందుకు రూమ్ టు రీడ్తో భాగస్వామి కావడం గర్వంగా ఉంది. రీడ్-ఎ-థాన్ వంటి కార్యక్రమాల ద్వారా,ప్రతి బాలుడు అభివృద్ధి చెందడానికి, భారతదేశంలో కొనసాగుతున్న పురోగతి శ్రేయస్సు కు దోహదపడే అవకాశం ఉన్న భవిష్యత్తును మేము సమిష్టిగా రూపొందిస్తున్నామని వివరించారు. రూమ్ టు రీడ్ ఇండియాలో కంట్రీ డైరెక్టర్ పూర్ణిమా గార్గ్ ఈ కార్యక్రమం ప్రభావం గురించి వివరిస్తూ, ఈ ఏడాది రీడింగ్ క్యాంపెయిన్, మేక్ రూమ్ ఫర్ ఎర్లీ లెర్నింగ్ అనే థీమ్తో, ప్రారంభ అభ్యాసకులు ప్రతిచోటా ఉండేలా మా నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు ఒక శక్తివంతమైన అవకాశాన్ని అందిస్తుంది. చదవడానికి, నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి ఇది చక్కని అవకాశాలను అందిస్తుంది. రీడ్-ఎ-థాన్ సమయంలో దేశవ్యాప్తంగా ప్రారంభ అభ్యాసకులు ఇతర పాల్గొనేవారు మిగతావన్నీ వదిలివేసి, 30 నిమిషాల పాటు సమిష్టిగా చదివినప్పుడు, ఇది పిల్లలకు చదవడం,నేర్చుకోవడానికి సంబంధించిన క్లిష్టమైన ప్రాముఖ్యత గురించి బలమైన సందేశాన్ని పంపుతుంది. ఆవిష్కరణ అభివృద్ధిలో భారతదేశం గ్లోబల్ లీడర్గా ఎదుగుతున్నందున, రూమ్ టు రీడ్ ఇండియాతో భాగస్వామ్యం భవిష్యత్ తరాలకు సాధికారత కల్పించడంలో వారి భాగస్వామ్య అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

## ఆల్వాల్‌లోని పలు మంటపాలలో కొలువైవున్న వినాయకుని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

ఆల్వాల్, మేజర్ న్యూస్ : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్వాల్ సర్కిల్ 133,134,డివిజన్ ల మచ్చబోల్లారం నాగరెడ్డి కాలనీ, శ్రీ పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం, పలు కాలనీల మంటపాల్లో కొలువైవునా ఘననాదున్ని సోమవారం మల్కాజ్గిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డివి. కె. మహేష్, ఇతర నాయకులతో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వెంట బీజేపీ నాయకులు మల్లికార్జున్ గౌడ్, గోపి, అజయ్ రెడ్డి, శ్రీనివాస్, ఎమ్. పి. సింగ్, ఉదయ్, లక్ష్మణ్, ఆనంద్ దేవాలయం కమిటీ అధ్యక్షులు సి. మల్ల రెడ్డి, శ్రీ కాంత్, తిరుపతి రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి,, కిషోర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గణేశుని లడ్డు వేలం పాటలో నాగరెడ్డి కాలనీ చెందిన శ్రీకాంత్ 4లక్షలకు స్వంతం చేసుకోవడం విశేషం. గత సంవత్సరం 3లక్షలు పలికిన లడ్డు, ఈ సంవత్సరం ఆ రికార్డును అడిగామిస్తూ 4 లక్షలు పలికింది.

## సురక్షితమైన సమర్థవంతమైన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్‌కు మెడికవర్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రఖ్యాత ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రాజశేఖర్ మాదాల తన నైపుణ్యం అంకితభావంతో మూడు నెలల్లోనే 100 కు పైగా హెయిర్ ట్రాన్స్ప్లాంట్ ప్రక్రియలను విజయవంతం గా పూర్తి చేసి,జుట్టు పునరుద్ధరణలో గణనీయమైన విజయాన్ని సాధించారని మెడికవర్ హాస్పిటల్స్ సగర్వంగా ప్రకటించింది. డాక్టర్ రాజశేఖర్ మాదాల మాట్లాడుతూ, ఫోలిక్యులర్ యూనిట్ ఎక్స్ట్రాక్షన్ వంటి ఆధునిక హెయిర్ ట్రాన్స్ప్లాంట్ విధానాలు అత్యంత సురక్షితమైనవని డాక్టర్ రాజశేఖర్ చెప్పారు. సాంకేతికతలో అభివృద్ధితో, హెయిర్ ట్రాన్స్ప్లాంట్లు సూటిగా, తక్కువ-రిస్క్, డే కేర్ విధానంగా మారాయి, సహజంగా కనిపించే ఫలితాలను అందిస్తున్నాయి.రోగులు సాధారణం గా కనీస అసౌకర్యాన్ని గురికాకుండా ఒక రోజులో వారి సాధారణ కార్యకలాపాలకు తిరిగి పొందవచ్చు .ప్రపంచ వ్యాప్తంగా చాలా మందిని ప్రభావితం చేసే సాధారణ సమస్య జుట్టు రాలడం. 85% కంటే ఎక్కువ మంది పురుషులు 40% మంది స్త్రీలు తమ జీవితంలో ఏదో ఒక సమయం లో జుట్టు పల్చబడటం లేదా బట్టతలని అనుభవిస్తున్నారని అన్నారు. వంశపారంపర్యంగా లేక ఒత్తిడి, హార్మోన్ల మార్పులు,సరైన ఆహారం, పర్యావరణ కాలుష్యం వంటి అంశాలు కూడా సమస్యకు దోహదం చేస్తున్నాయని అన్నారు. వెంట్రుకలు తగ్గడం లేదా బట్టతల ,పాచెస్ ఉన్న వ్యక్తులు ప్రత్యేకించి మందులు లేదా పీఆర్పి లేదా జీఎఫ్సి చికిత్స వంటి శస్త్రచికిత్సలు విజయవంతం కానట్లయితే మార్పిడిని పరిగణించాలి. సాధారణంగా 30 ఏళ్ల తర్వాత స్థిరంగా జుట్టు రాలుతున్న వారికి హెయిర్ ట్రాన్స్ప్లాంట్లు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. జుట్టు మార్పిడి కేవలం పురుషులకు మాత్రమే కాదు చాలా మంది మహిళలు కూడా ఈ ప్రక్రియ నుండి ప్రయోజనం పొందుతారు, ముఖ్యంగా బట్టతల లేదా హార్మోన్ల అసమతుల్యత కారణంగా జుట్టు సన్నబడటం వంటి సమస్యలు గాయం లేదా మునుపటి శస్త్రచికిత్స నుండి జుట్టు కోల్పోయిన రోగులు కూడా ఈ ప్రక్రియకు ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. ఈ యొక్క చికిత్స కేవలం 4 నుండి 5 గంటల వ్యవధిలో పూర్తి చేస్తాం అనంతరం వెంటనే ఇంటికి కూడా వెళ్ళవచ్చు అన్నారు.

## కోలాహలంగా సాగిన రాజీవ్‌నగర్ గణపతి లడ్డూ వేలం పాట

### పెద్ద లడ్డూ ధర రూ.1,20,116 లకు, చిన్న లడ్డూ ధర రూ.71,116 వేలం పాటలో దక్కించుకున్న కాలనీ వాసులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య లడ్డూ వేలం పాట అత్యంత ఘనంగా, ఉత్కంఠ భరిత వాతావరణంలో కోలాహలంగా సాగింది. వేలం పాటలో పాల్గొనడానికి కాలనీ వాసులు ఎంతో ఆసక్తి కనబరచారు. ఇక్కడి స్వామి వారి లడ్డూకి ఎంతో ప్రాశస్త్యం ఉందని, లడ్డూని దక్కించుకున్న వారి కొంగు బంగారమవుతుందని కాలనీ వాసుల నమ్మకం. అందుకే ఈ సారి చాలా మంది లడ్డూని సొంతం చేసుకోడానికి పోటీపడ్డారు. ఇక వేలంపాట మొదలై ఇంతింతై వటుడింతై అన్నట్లు అంతకంతకూ పెరిగి చివరకు పెద్ద లడ్డూ ధర 1,20,116 రూపాయలు, చిన్న లడ్డూ ధర 71,116 రూపాయలు పలికింది. పెద్ద లడ్డూని కాలనీలోని ఎక్సెల్ ఎవెన్యూ అపార్ట్‌మెంట్‌కు చెందిన పల్ల నాగేంద్ర కుమార్ దక్కించుకోగా, చిన్న లడ్డూని కాలనీలోని శ్రీ సాయి ఎవెన్యూ నివాసి చిన్న కనక దుర్గ దక్కించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్వరితగతిన గుంత మరమ్మతు పనులు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి :

చర్యలు చేపట్టాలని, బారికేడ్లు ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో కి తీసుకురావాలని,రోడ్డు పై గుంత ఏర్పడగా వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టి,రోడ్డు పునరుద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్ కుమార్, డిజీఎం వేంకటేశ్వర్లు , మేనేజర్ బిక్కు లాల్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ రావు, భవాని మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అన్న నగర్ చిలకలగూడాలో పూజలు అందుకుంటున్న గణనాథుడు

### ఉత్కంఠ భరితంగా సాగిన మధురానగర్ నవయుగ నాగ గణపతి లడ్డూ వేలం పాట రూ. 2,15000 లకు లడ్డూని దక్కించుకున్న రవీందర్‌రెడ్డి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ బి' బ్లాకులోని నవయుగ నాగ గణపతి లడ్డూ వేలం పాట సోమవారం అత్యంత ఘనంగా, ఉత్కంఠ భరిత వాతావరణంలో సాగింది. ఇంతింతై వటుడింతై అన్నట్లు వేలంపాట అంతకంతకూ పెరిగి చివరకు లడ్డూ ధర రూ. 2,15,000 (రెండు లక్షల పదిహేను వేల రూపాయలు) పలికింది. వేలంపాటలో పాల్గొన్న శంకర్‌పల్లి మండలం, మహిలింగాపురం గ్రామానికి చెందిన గుండు రవీందర్‌రెడ్డి చివరికి స్వామి వారి లడ్డూని సొంతం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, శరత్, వంశీకిరణ్, ధర్మారెడ్డి, కొండా విజయారెడ్డి తదితరులు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.

### సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ ఆవిర్కణ కార్యక్రమం ఏర్పాట్లను సోమవారం ఉదయం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సి.ఎం. సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,హర్కర వేణుగోపాల్,జి.హెచ్.ఎం.సి. మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఏమ్మెల్యే శ్రీహరి,ఏమ్మెల్సీ బలమూరి వెంకట్,ఖైరతాబాద్ డి.సి.సి.అధ్యక్షులు రోహిన్‌రెడ్డిలుకల్సి ప్రత్యేకంగా పరిశీలించారు. సోమవారం సాయంత్రం రాజీవ్‌గాంధీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంకు ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను రాష్ట్ర మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలకే ఓటు హక్కును ఇచ్చి,21వ శతాబ్దంలోకి తీసుకుపోవాలని సాంకేతిక టెక్నాలజీ విప్లవానికి కారణమైన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రభుత్వం పక్షాన డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయానికి ఏదురుగా రాష్ట్ర ముఖ్యమంత్రి,డిప్యూటీ సి.ఎం.,మంత్రులు,ఎం.పి.లు,ఏమ్మెల్యేలు, పార్టీ నాయకత్వం అందరూకల్సి ఆవిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాజీవ్‌గాంధీ జీవితం ఈ దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. పక్కనే భారత రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్.అంబేద్కర్,మరో పక్కన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ,ఆర్థిక కోవిధుడు పి.వి. నర్సింహారావు,అమరవీరుల స్థూపం ఇలాంటి కూడలిలో దేశ సంపదను యువతకు మార్గదర్శకంను ఇచ్చిన రాజీవ్‌గాంధీ గారి విగ్రహాన్ని పెట్టుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. విగ్రహాన్ని కూలుస్తామంటే,కాంగ్రెస్ పార్టీ ఏమైనా బలహీనమైన పార్టీకాదని,మేము ఏవరినైనా విగ్రహాలు కూల్చినామా...కులగొడతాం, పడగొడతాం ...అంటే ఏవరు ఊరుకోరని,ఇలాంటి మాటలు ఏమాత్రం మంచిదికాదని ఆయన హితవు పలికారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మట్టి వినాయకులను పూజిద్దాం%ౌ%. పర్యావరణంను పరిరక్షిద్దా%శీ% శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు అని తెలిపారు. అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని అన్నారు. ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని తెలిపారు. లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారుఅని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలపెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భుజంగరావు, శ్రీనివాసరావు, అశోక్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, బసవయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడి పూజల్లో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి





జీడిమెట్ల మేజర్ న్యూస్ : వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ ఎ౨ బ,౯ వ ం ౧౨ సాగుతున్నాయి. భక్తి శ్రద్ధలతో లంబోదరుడికి పూజలు చేస్తూ తన్మయత్వంలో మునిగి తే లం తు ం న్నా ర ు . అన్నప్రసాద వితరణలు, భజన కార్యక్రమాలతో పండుగ శోభ వెల్లివిరుస్తోంది. సోమవారం గణేష్ ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ (కురుమ బస్తీ), వెంకటేశ్వర నగర్, పద్మా నగర్ ఫేస్-1, కాలనీల, బస్తీ వాసుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గణనాదుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, సాయిలు, చిత్తారి, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : వినాయక పర్వదినం సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని విగ్రహాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తమ చేతులు మీదుగా అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. విగ్రహ కమిటీల ప్రత్యేక ఆహ్వానం మేరకు డివిజన్లోని వివిధ బస్తీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. విగ్రహాల వద్ద చేసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. నేటి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని డివిజన్ కు ప్రముఖ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇతర కాంగ్రెస్ ప్రముఖులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు సీనియర్ నాయకులు రామన్ గౌడ్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా కన్నుల పండగ జరుపుకోవాలని గణేష్ కమిటీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## విశ్వకర్మ సకల కళలకు ఆదిదేవుడు, అధిపతి : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : విశ్వకర్మ భగవానుడు సమస్త హస్తకళలన్నింటికి ఆది దేవుడు అని, విశ్వము యొక్క ప్రధాన రూపశిల్పి అని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, షాపూర్ నగర్ లోని కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి జయంతి ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యేని ఆహ్వానించారు. అనంతరం పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దమ్ముంటే తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు పంచిన భూములు వారికే ఇప్పించాలి : మాల మహానాడు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలం గాణ రైతంగా సాయుధ పోరాటంద్వారా నాడు పేద ప్రజలకు పంచిన భూము లన్నీతక్షణమే అక్కడి పేదలకు తెలంగాణ ప్రభుత్వం కట్టబెట్టిన ప్పుడే ప్రజా పాలనగా గుర్తింపు పొదుతుందని మాల మహానాడు జాతీయ, అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం లోయర్ ట్యాంక్ బంద్ లోని డా. బి ఆర్.అంబేద్కర్ భవనం వద్ద పబ్బతి మాట్లాడుతూ పేదలను అడ్డం పెట్టుకుని వారి ద్వార వేల ఎకరాలు అక్రమంగా దోసుకున్న నాటి అగ్రకుల పెత్తం దారులు స్వాదీనం చేసుకుని,తిరిగి అదే రెడ్లు, వెలమలు, కోమాట్లు తెలంగాణ విమోచనం పేరుతో ఉత్సవాలు జరుపడం సో శనియమని పబ్బతి విచారం వ్యక్తం చేసారు.

# గీతం స్కాలర్ శిరీష బండికి డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం, హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని శిరీష, బండి డాక్టరేటు అర్హత సాధిం చారు. 'ఫోటోల్యూమిని సెన్స్ అధ్యయనాల కోసం రేర్ ఎర్త్ డోస్ట్ నానోఫాస్ఫార్ సంశ్లేషణ, లక్షణం' అనే అంశంపై అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ డాక్టర్ కె. ఫణి రాజా,సహ-మార్గదర్శి డాక్టర్ పీనీ. నాగేంద్రకుమార్ లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధనలో వివిధ ఫాస్ఫేట్ ఆధారిత నానోఫాస్ఫార్ సంశ్లేషణ,లక్షణాలను అన్వేషిస్తుందని, భద్రత, శక్తి పెంపకం వంటి వాటిని మార్చగల సామర్థ్యం కలిగి ఉందని వారు తెలియజేశారు. ఈ అధ్యయనం,మిశ్రమ, ఫాస్ఫేట్ -ఆధారిత నానోఫాస్ఫార్ రూపొందించడంపై దృష్టి పెట్టిందని, మరీ ముఖ్యంగా రేర్ ఎర్త్ అయాన్-డోస్ట్ ఫాస్ఫర్లను, వాటి ప్రకాశాన్ని పెంచడం కోసమని వారు పేర్కొన్నారు. ఈ పరిశోధనలో 980 ఎన్ఎం ఇన్ ఫ్రారెడ్ ప్రకాశించే ఈ నానోఫాస్ఫార్ లు ప్రదర్శించిన బలమైన ఉద్గారాలు, స్పష్టమైన ఆకుపచ్చ, ఎరుపు ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయని, 50 ఎన్ఎం కంటే తక్కువ కణ పరిమాణాలతో సంశ్లేషణ చేయబడిన ఫాస్ఫర్ లు, ట్యూన్ చేయదగిన ఉద్గార లక్షణాలను ప్రదర్శిస్తాయన్నారు. తమ పరిశోధనలు పాస్ పేట్ ఫాస్ఫర్ లో లక్షణాలలో గణనీయమైన మెరుగుదలను అందిస్తాయని, వివిధ అస్ట్రోఎలక్ట్రానిక్ అప్లికేషన్లను మెరుగుపరచడంలో వాటి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయని తెలిపారు. శిరీష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోరహర్ రెజా రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు,అధ్యాసకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా ఘన సన్మాన వేడుక

### ప్రొఫెసర్ మేడిశెట్టి నాగరత్న మరియు డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ దంపతులకు సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గత 25 సంవత్సరాలుగా కంప్యూటర్ రంగంలో అనేక సేవలు అందించడమే కాకుండా జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ, హైదరాబాద్ జేఎన్టీయూ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషనర్ గా ప్రొఫెసర్ డాక్టర్ మేడిశెట్టి నాగరత్న మరియు కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ దంపతులకు, ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి. పరమేశ్వరరావులకు జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆకుల రవీందర్రావు వారిని శాలువా, మూమెంట్తో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన బాటను నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకొని సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఉస్మాన్ సాగర్ నిర్మించిన( గండిపేట్) మరియు ఎన్నో డ్యాములు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్మాణంలో కీలక పాత్ర వహించారు అన్నారు . ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ అధ్యక్షులు వాయిల శ్రీనివాసరావు తో పాటు ఓల్డ్ సిటీ వివిధ సంస్థ నాయకులు కూడా డాక్టర్ అనిల్ కుమార్ దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు.

# సందేశాత్మక చిత్రం



ముషీరా బాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : సినీవారం పైడి జయరాజు ప్రివ్యూ దియేటర్ లో ఇట్లు మీ నాయన చిత్రం ప్రివ్యూ షో జరిగింది..టీ. కిషన్ రావు తెలుగు యూనివర్సిటీ పూర్వ వీసీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు..సమాజానికి ఉపయోగపడే సందేశాత్మక చిత్ర మని కిషన్ రావు అన్నారు.సినీ నిర్మాత దర్శకుడు నటుడు క్రిష్ణయ్య మాట్లాడుతూ తండ్రి తనయుడు మధ్య ప్రేమ ఉద్వేగభరిత సన్నివేశాలు ఈ చిత్రం లో ఉన్నాయని అన్నారు.తండ్రిని తనయుడు నిర్లక్ష్యం చేసినా కుమారుని ప్రగతి కోసం పడే తపన ఈ చిత్రం లో ఉందని అన్నారు.సమాజం లో ప్రేమానురాగాలతో తండ్రి కుమారులు ఉండాలని తాను ఆశిస్తున్నట్లు క్రిష్ణయ్య పేర్కొన్నారు.

# కళానిలయం అక్కినేని వేడుక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అక్కినేని నాగేశ్వరరావు భానుమతి తెలుగు చిత్ర పరిశ్రమలో తొలి తరం నటులు అనీ ఇరువురూ గాయకులు కూడా అని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కె సుజాత గుప్త అన్నారు శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా నిలయం నిర్వహణలో అక్కినేని భానుమతి ల శత జయంతి వేడుకలు జరిగాయి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజాత ప్రముఖ సంగీత విద్వాంసురాలు కోవెల శాంత కు అక్కినేని పురస్కారం ప్రముఖ నటుడు కాదంబరి కిరణ్ కుమార్ బహుకరించి అభినందించారు కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాలా చారి మాట్లాడుతూ కాదంబరి కిరణ్ కుమార్ నటుడు కన్నా సామాజిక సేవా కార్యక్రమాలు విశ్వాఎతం గా చేసీ గుర్తింపు పొందారు అని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన వంశీ రామరాజు మాట్లాడుతూ కొవెల శాంత భానుమతి కి అత్యంత సన్నిహితులనీ వివ రించారు. ఇదే సందర్భం లో అక్కినేని నాగేశ్వరరావు విదేశీ భారతీయ పురస్కారం అమెరికా నివాసి మన్మోహన్ కు వంశీ రామరాజు ను 75 వ జన్మ దిన సందర్భంలో సత్కారం చేశారు వివిధ రంగాల ప్రముఖులకు ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు ప్రదానం చేశారు సంస్థ కార్యదర్శి సురేందర్ స్వాగతం పలికిన సభలో సినీ నిర్మాతలు బద్రి నాథ్ మురళీధర్ కళా పోషకుడు ఎం వీ రావు తదితరులు పాల్గొన్నారు సంస్థ అధ్యక్షులు వుప్ప వందన సమర్పణ చేశారు తొలుత రేవతి శ్రీదేవి అనురాధ ప్రదీప్ చంద్ర మోహన్ రావు తదితరులు సినీ పాటలు ఆలపించారు

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో 4 లక్షల పది వేలు పలికిన గణేష్ లడ్డూ

- వేలం పాటలో దక్కించుకున్న స్కై హోమ్స్ ఇన్ఫ్రా కన్‌స్ట్రక్షన్స్
- స్కై హోమ్స్ వారిని సత్కరించిన ఆలయ కమిటీ
- భక్తులకు అన్నదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాట సోమవారం జరిగింది. వేలం పాటలో 4లక్షల పది వేల రూపాయలకు స్కై హోమ్స్ ఇన్ఫ్రా అండ్ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం వికాస్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, పృద్వీలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్‌గౌడ్ వారిని శాలువాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటి వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్, కంచి కృష్ణ మోహన్, డాక్టర్ వి. ప్రభాకర్, టి. లక్ష్మారావు, ఎల్. బాలేశ్వర్, వి. సురేష్, డి. అశోక్‌కుమార్, సులోచన, వీర బ్రహ్మచారి, రజిని విఠల్‌రెడ్డి, సలహాదారులు అశోక్‌రాజ్ పాల్గొనగా, పరుచూరి ప్రవీణ్ దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారని ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రతినిదులు తెలిపారు.



# యువత స్వయం ఉపాధితో ఉన్నతంగా ఎదగాలి

### సచివాలయనగర్‌లో డి టౌన్ బిర్యాని క్లబ్ ప్రారంభోత్సవంలో మైనంపల్లి హనుమంతరావు

### శుచి, శుభ్రత, నాణ్యత డి. టౌన్ ప్రత్యేకత దత్తు గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం సచివాలయనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టి. టౌన్ బిర్యాని సెంటర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. స్వతహాగా వ్యాపారం ప్రారంభించి మరో పది మందికి ఉపాది కల్పించాలన్న సంకల్పంతో దత్తుగౌడ్ బిర్యాని సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. బిర్యాని ప్రియుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన ఆహార పదార్ధాలను అందించి వినియోగదారుల మన్ననలు పొంది డి. టౌన్ బిర్యాని సెంటర్ మంచి గుడ్ విల్ సాధించాలని సూచించారు. బిర్యాని సెంటర్ ఏర్పాటు చేసిన దత్తును మైనంపల్లి అభినందించారు. డి టౌన్ బిర్యాని క్లబ్ నిర్వాహకులు దత్తు గౌడ్ మాట్లాడుతూ శుచి, శుభ్రతతో పాటు నాణ్యమైన ఆహార పదార్ధాలతో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా బిర్యాని అందించడమే లక్ష్యంగా డి టౌన్ బిర్యాని క్లబ్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు దత్తు గౌడ్ తెలిపారు. వనస్థలి వాసులకు నాణ్యమైన బిర్యానిని అందించడమే లక్ష్యంగా డి టౌన్ బిర్యాని క్లబ్ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, ఉమా శ్రీనివాస్, నక్క ప్రభాకర్‌గౌడ్, కొలను అమర్‌నాద్‌రెడ్డి, గుండా నిరంజన్, వాల్మికి, సత్య, అరుణ్‌గౌడ్, మణికంఠ, సాయి, అలెక్స్, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ నగర్ ఎస్‌పి రెసిడెన్సీలో గణేష్ వేలం పాట

### రూ.5లక్ష 51 వెయ్యి రూపాయలకు దక్కించుకున్న చింతకింది మీనా మహేందర్ గౌడ్

కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ఆదర్శనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా ఎస్పిరెసిడెన్సిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో 5లక్ష 51 వెయ్యి రూపాయలకు చింతకింది మీనా మహెందర్ గౌడ్ కైవసం చేసుకున్నారు. వేలం పాటలో చింతకింది అమ్మాఎత డాకయ్య గౌడ్ కుమారుడు మహేందర్ గౌడ్ వేలంపాటలో లడ్డును పాడి దక్కించుకున్నారు. గణేషుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదిరోజులు భక్తి శ్రద్ధలతో భజనలతో నిత్యాన్నదానాలతో సాంస్కృఎతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పూజలందుకొన్న మహిమగల ఎస్పిరెసిడెన్సి గణనాథుడి లడ్డు ను చింతకింది దంపతులు కైవసం చేస్కోవడం వరుసగా ఇది మూడోవసారి. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు బెజగం కేశవులు,మరాటి నర్సింహులు, గంగాధర సంతోష్ ,వేణుగోపాలచారి, శ్రావణ్ చారి,బాలాజీ, రత్నాకర్రెడ్డి, జనార్ధన్, రాజశేఖర్రెడ్డి, అంశపాల్రెడ్డి, లింగారెడ్డి ,విజయలక్ష్మి, బాలమణి,నిర్మల, అపార్టుమెంటు వాసులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎ బాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రదాన కార్యదర్శి గా జి సుభాష్ రెడ్డి,కోశాధికారిగా ఎబి శంకర్ రావు,ఉపాధ్య క్షులుగా టీ ప్రభాకర్ రెడ్డి,జి కృాఎష్ణారెడ్డి,వెంకటకృాఎష్ణారెడ్డి సహాయ కార్యదర్శులుగా కే మురళీధర్ రావు,ఎం సుబ్బారావు,కమిటీ సభ్యులుగా బాస్కర నాయుడు,సంతోష్,ఎన్ కోండల్ రెడ్డి,చిత్త రంజన్ భట్టాచార్య.ఇం ద్రారెడ్డి,సురేష్, బాలు,మహేంద్ర లు ఎన్నికయ్యారు. అసోసియేషన్ సలహాదారులుగా వి కృాఎష్ణన్,జిఆర్ ఠాగూర్, ఎం చంద్రమౌళీశ్వర్ రావు లు ఎన్నికయ్యారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ మీద రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ కో చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనరసింహ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాగులూరి సాయిబాబా, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే వేముల వీరేశం.

## గణపతి పూజలో నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబాను గణనాథుని పూజకు విచ్చేసిన సందర్భంగా సన్మానించిన నామాలగుండు గణపతి ఆలయ ముక్యులు స్థానిక సీనియర్ నాయకుడు నాందేవ్.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ విమోచనంలో కీలక పాత్ర వహించిన సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్ తరహాలో తెలంగాణలో ప్రతిష్టించాలని రవి ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న ఉదయం 8 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించే విమోచన దినోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రతి డివిజన్లో జాతీయ జెండా ఎగురవేసి నరేంద్రమోడీ జన్మదినోత్సవం జరపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సుధీర్ఘ పోరాటం తర్వాత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, 13 నెలల తర్వాత రజాకార్ల ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం లభించిందని పి. రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవం అని ప్రకటించడం అనేది కేవలం ఎం.ఐ.ఎం. ను సంతృప్తి పరచడం కోసం మాత్రమేనని, తెలంగాణ విమోచనం కోసం ఎంతో మంది అమరులయ్యారని వారి త్యాగాలని గుర్తించడానికి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సమాజం భావిస్తుందని ఆయన అన్నారు. ఆనాటి రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వి వారసత్వానికి సంబంధించిన పార్టీ ఎం.ఐ.ఎం. పార్టీ అని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్రమోడీ నాయకత్వంలో గత మూడు సంవత్సరాలుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్ర బొగ్గు ఘనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో విమోచన దినోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న ఉదయం 8 గంటలకు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా జరగబోయే ఉత్సవాలలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, గజేంద్ర సింగ్‌సేఖావత్, బండి సంజయ్ గార్లు పాల్గొంటారని కావున తెలంగాణ వాదులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ కోరారు.

# ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యవంతమైన సమాజం : ఎంపీ ఈటల రాజేందర్



మౌలాలి, మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక చింతన అనేది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమ సమాజ స్థాపన సాధ్యపడుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జే కే కాలనీ యూత్ అసోసియేషన్ గ్రంథాల సాయి సురేష్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి , ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పూజకు హాజరైన కార్పొరేటర్లు, బీజేపీ నాయకులను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ.. యువతను ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించడానికి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంత గానో దోహదపడుతాయన్నారు. వినాయక్ నగర్ , మల్కాజిగిరి డివిజన్ ల కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, శ్రవణ్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహ నిమజ్జనం కూడా అందరూ కలిసి మెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు శ్రుకేష్, మల్లేష్, జగదీశ్, నరేందర్,శివ,కాలనీ వాసులు మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, కృష్ణ, అన్నపూర్ణ, ఉమ, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహ విష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని, ఐటీ విప్లవానికి దేశంలో పునాది వేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ విష్కరణ కార్య క్రమానికి కార్పొరేటర్ గడ్డం మహా లక్ష్మి రామన్ గౌడ్ సోమ వారం తన అనుచరులతో కలిసి హాజరయ్యారు. సెక్రటేరియట్ ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంచు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రాంగణంలో కార్పొరేటర్ విలేకరులతో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు... దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. వారి కుటుంబం దేశ సేవలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. గొప్ప దేశభక్తుడుగా, ఐటి విప్లవానికి ఆనాడే ముందుచూపుతో ఆలోచించి పునాదులు వేసి ప్రపంచంలో దేశ యువతకు ప్రముఖ స్థానాన్ని కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాజీవ్ విగ్రహ ఏర్పాటును సెక్రటేరియట్లో రాష్ట్ర మంత్రులతో కలిసి ప్రారంభించడం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో ముస్లిం సోదరులు మీలాద్ ఉన్ నబీ సందర్భంగా సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తో కలసి కెపిహెచ్బి డివిజన్, 4 వ ఫేజ్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.



## 4,66,116 పలికిన ఈ టీం లడ్డు ధర

### లడ్డును దక్కించుకున్న సిమ్మ షణ్ముఖ రావు





అల్లాపూర్, మేజర్ న్యూస్ :శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం మరియు ఈ టీం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన వేలంపాటలో వినాయక లడ్డును 4, 66,116 రూపాయలు కైవసం చేసుకున్న వారు ఈ టీం కమిటీ మెంబర్స్ సిమ్మ షణ్ముఖ రావు లడ్డును దక్కించు కున్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి నాలుగు గంటల వరకు మహా అన్నదాన కార్యక్రమం సుమారుగా 8,000 మంది కి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో %వీబంప్త్రఎఆశ్రీ% సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, రోనంకి జగన్నాథం, తుంగం శ్రీనివాసరావు, బండారు ప్రసన్న ఆంజనేయులు, పున్నం సూరిబాబు, తునికి పాటి లక్షణాచారి, తుంగం రామారావు అనుపోజు గాంధీ, సనపల కృష్ణమూర్తి చెవ్వూరు మధుసూదన్ రావు, కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణం అభివృద్ధి నిమిత్తం లక్ష్మీ గణపతి ఆలయంలో ఏర్పర్చిన లడ్డును 1,65,000 రూపాయలకు దీవి ప్రభాకర్ కైవసం చేసుకున్నారు.

## వాడవాడలా మండపావ వద్ద గణ నాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయకులను స్థానిక నాయకులతో కలిసి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, గోళ్ళ సుజాత గౌడ్, వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస రావు, ప్రేమ్ కుమార్, వెంకట చారి, రామచంద్ర చారి, రిషి యాదవ్, నిర్వాహకులు మహంకాళి సూర్యనారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్ గౌడ్, కూతురు సత్యనారాయణ గౌడ్, బాలరాజ్, చంద్రమౌళి యాదవ్, వై శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎలకంటి రవి మరియు భక్తులు భారీ సంఖ్యలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజులు విశేషపూజలు అందుకున్న స్వామివారి చేతిలోని లడ్డూను దక్కించున్న కొలన్ శ్రీనివాసరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణేషుడికి ఎంత ప్రాధాన్యతను ఇస్తారో.. లంబోదరుడి చేతిలో లడ్డూ ప్రసాదానికి కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. వినాయకుడితో పాటు.. ఆయన చేతిలో పెట్టే లడ్డూ కూడా తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకుంటుంది. వినాయకుడిని చివరి రోజు తల్లి గంగమ్మ ఒడికి చేరిస్తే.. లడ్డునూ మాత్రం వేలం వేస్తారు. లడ్డూను దక్కించుకున్నవారిని మన దగ్గర అదృష్టవంతులుగా భావిస్తారు. కాగా సోమవారం కొలన్ తులసీ రెడ్డి కాలనీలో (కెటిఆర్ కాలనీ) కాలనీ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీ సంయుక్తంగా నెలకొల్పిన గణనాథుడిని నిజాంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు విశేషపూజలు అందుకున్న స్వామివారి చేతిలోని లడ్డూను వేలం పాటలో కొలన్ తులసీ రెడ్డి, కాలనీ వ్యవస్థాపుకులు కొలన్ శ్రీనివాసరెడ్డి పేరు మీద పాట పాడి 1,78,116 రూపాయలతో స్వామివారి లడ్డూను కె ఎస్ ఆర్ టీం గెలుపొందారు. ఈ సందర్భంగా కమిటీ వారు శ్రీనివాసరెడ్డిని, వారి చిన్న కుమారుడు కొలన్ రిత్విక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం భాణాసంచాల మధ్య తీన్మార్ చప్పుల్లమధ్య లడ్డూ ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 11 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని), కొలన్ తులసీ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కోయన రామకృష్ణ, కార్పొరేటర్ రవికిరణ్, చుండూరి అనంతయ్య, వేమూరి నాగరాజు, మాదాల సందీప్, కోడూరివెంకట్, చైతన్య, రాఘవ, అల్లూరిరాజు, శేషగిరి ఇతర కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పిఎసి చైర్మన్ గా నియమితులైన అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పిఎసి చైర్మన్ గా నియమితులైన అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థానిక శాసనసభ సభ్యులు అరికెపూడి గాంధీకి ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శుభసందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ఫణి, ప్రసాద్, మౌలేశ్వరావు పాల్గొన్నారు.



సైఫాబాద్/మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమం లో అశువులు బాసిన అమరుల, కుటుంబా లకు తెలంగాణ ప్రభుత్వం తగిన న్యాయం చేస్తూ, వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ. కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనంఅనే పదం అర్ధరహితమని,తెలంగాణ ఉద్యమం ద్వారా ఏర్పడిన తెలంగాణే నిజంఅని పుల్లూరు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి పోరాట అమరుల పై, వారి కుటుంబాలపై జాలి ఉంటే తగిన న్యాయం రేవంత్ రెడ్డి చేయాలని, గత ప్రభుత్వం పై నిందలు మానుకోవాలని పుల్లూరు హితవు పలికారు. మతాల మధ్యలో వైషమ్యాలు సృష్టిస్తున్న మోడీ సర్కార్ ఎంతో కాలం మనుగడ సాగించలేదని జోష్యం చెప్పారు. ఇకనైనా తెలంగాణ అమరుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలనీ పుల్లూరు కోరారు.

## గణనాధుడికి గోపాల్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్: గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా చంపపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ సెవెన్ లో శ్రీరామ్ సేన యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మం డపం లో చంపా పేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ దంపతులు గణ నాధుని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముది రాజులు పాల్గొన్నారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినారు.

# నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న అంజయ్యనగర్లోని ఓ హోటల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23). హైదరాబాద్లో గణేశ్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, మరో ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యన గర్లోని హోటల్లో దిగారు.ఆదివారం రాత్ర భోజనం ముగించుకుని స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని విద్యార్థిని వారి వెంట వెళ్లకుండా హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు తిరిగి వచ్చారు. గదికి లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదు. హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరివేసుకుని మృూఎతిచెందినట్లు గుర్తించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలి ంచారు. మృూఎతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**తమ కూమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారు ...**

తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై గచ్చిబౌలి పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మృూఎతిపై అనుమానాలున్నాయని యువతి తండ్రి తెలిపారు. ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని చెప్పారు. ఆమె స్నేహితులు, హోటల్ సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేశారు. హోటల్లో యువతి ఉరివేసుకుని చనిపోయినట్లు సోమవారం ఉదయం 4 గంటలకు డయల్ 100కు కాల్ వచ్చిందని ఏసీపీ శ్రీకాంత్ తెలిపారు. గదిలో బీరు సీసాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. పోస్టుమార్టం తర్వాత పూర్తి విషయాలు తెలుస్తాయని చెప్పారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు.

# పద్మావతినగర్ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సంజయ్‌కుమార్
- సంజయ్‌ని సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పద్మావతీ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని స్ఫూర్తి సేవాసమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో సంజయ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో భక్తి శ్ర ద్ధలతో ఘనంగా జరుగుతున్నాయని, ఏ కాలనీలో చూసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదానాలతో హోరెత్తుతున్నాయన్నారు. ఉత్సవాలను కాలనీల వాసులు ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో శాంతి, సహనంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందుకోసం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు సంతోష్‌కురుమ, తీగల రవీందర్‌రెడ్డి, ఉప్పు నరేష్, మల్లేష్ కురుమ, నర్సింహ్మారావు, విజయ్‌కుమార్, బాలనర్సింహ్మా, అనుముల రామక్రిష్ణారెడ్డి, రామసాయం దినేష్‌రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 66 వేలు పలికిన గ్రీన్ మెడోస్ అపార్ట్మెంట్స్ గణనాధుడి లడ్డూ

## లడ్డూని దక్కించుకున్న లోటస్ బ్లాక్ దీపిక చక్రవర్తి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని గ్రీన్ మెడోస్ అపార్ట్‌మెంట్స్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను లోటస్ బ్లాక్ వాసి శ్రీ మతి దీపిక చక్రవర్తి 2లక్షల 66 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. వారికి గ్రీన్ మెడోస్ అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ దోనూరి జైపాల్ రెడ్డి, కమిటి సభ్యుల చేతుల మీదుగా లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీపి అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత పాల్గొన్నారు. నవరాత్రులు బక్తులచే విశేష పూజలదుకున్న స్వామి వారి లడ్డూను దీపక చక్రవర్తి దక్కించుకోవడం సంతోషదాయకంగా ఉందని, గ్రీన్ మెడోస్ అపార్ట్‌మెంట్స్‌లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.



# గణనాధుడి కృప ప్రజలందరిపై ఉండాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య నిమజ్జనం కార్యక్రమంలో నవీన్ శర్మతో పాటు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ మహా గణపతిని నవ రాత్రులు నిష్టతో భక్తి శ్రద్ధలతో పూజించి ప్రశాంత వాతావరణంలో కాలనీల వాసులంతా చిన్న, పెద్ద తేడా లేకుండా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు. భగవంతుడి కృపతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శర్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలమధ్య గుర్రంగూడలోని ఎస్.బి.ఆర్. కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుర్రంగూడలోని ఎస్.బి.ఆర్. కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి కాలనీవాసులు ప్రత్యేకంగా వినాయకుడికి పూజలు నిర్వహించి,నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు,చిన్నారులచేత డ్యాన్సు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆదివారం రోజున రాత్రి వినాయకుడిని నిమజ్జనంకు తీసుకెళ్ళి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రదర్శించిన కోలాటాలు,నృత్యాలు అందరిని ఎంతో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ముత్యంరెడ్డి,సుజాత, శాలిని,శివకుమారి, ఆనంద్, సునీత, జి. వీరేష్,శ్రీనివాస్, వర్షిత్, పావనీ,రిత్విక్,అశ్విత్,వేదాంత, ఆర్దీష్,ఆయాన్‌లు మాట్లాడుతూ వినాయకుడిని పూజిస్తే,విఘ్నాలన్ని తొలగిపోతాయని,ఈలోకంలో మొట్ట మొదటి పూజలన్ని గణేషుడే అందుకుంటారన్నారు.

## వెంగళరావునగర్ మట్టి గణపయ్యకు మంగళకరంగా నిమజ్జనం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: : వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధరర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన మట్టి గణపయ్య ప్రతిమను సోమవారం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య మంగళకరంగా నిమజ్జనం చేశారు. కార్యక్రమానికి కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వినాయక మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాలను సందర్శించి,వినాయకుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

## 55 వేలు పలికిన సత్యసాగర్ గణనాధుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సత్యసాగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన గణనాధుడి లడ్డూ 55 వేల 116 రూపాయలు పలికింది. ఉత్సవాలలో భాగంగా చివరి రోజు నిర్వహించిన స్వామి వారు లడ్డూ వేలం పాటలో యం కరుణాకర్‌రెడ్డి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. స్వామి వారి పట్టు పంచె రాజేశ్వర్‌రెడ్డి 14 వేల 4 వందల రూపాయలకు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఓ.వి.ఆర్ కుమార్, బాలక్రిష్ణ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సతీష్, కాజీపల్లి మాజీ సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, బాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, యాది రెడ్డి, ఆకుల అశోక్, విద్యా సాగర్, వినోద్ గౌడ్, నిర్వాహకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి : జనిగే విష్ణువర్ధన్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సింగరేణి కొత్తగూడెం నుండి ప్రజా చైతన్య బస్సు యాత్ర రెండవ రోజు ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. మహబూబాద్ నుండి నర్సంపేట, మీదుగా ఉమ్మడి వరంగల్ ఆలేరు, వరకు కొనసాగుతున్న సందర్భంగా టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి , ఉమ్మడి ఉమ్మడి జిల్లా రంగారెడ్డి జిల్లా మహిళా అధ్య క్షురాలు దుగనిశ్యామల, ఉద్యమకారులు పెద్ద ఎత్తున ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో బ్రహ్మ రథం పడుతున్నారు. ఉద్యమకారులు తక్షణమే రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన హామీని 250 గజాలు, పింఛన్, తెలంగాణ ఉద్యమకారుల సం క్షేమ బోర్డు వంటి హామీలను ప్రభుత్వం ఇచ్చి మాటను నిలబెట్టుకోవాలని ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

# హిందువులు ఏకం కావలి

## బిజెపి రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : హిందువులను సంఘటితం చేయడం కోసం నగరంలో, వీదుల్లో, ఇండ్లల్లో, మండపాల్లో గణేష్ విగ్రహలను పెట్టించి నవరాత్రులు రోజు పూజించి సామూహిక నిమర్జనం ఏర్పాట్లు చేయడం జరుగుతోందని బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరీ సుధాకర్ రెడ్డి తెలిపారు. భారతదేశంలో ఇప్పటికీ కొనసాగుతున్న ఉత్సవాలురాబోవు తరాలకు,అదే స్ఫూర్తితో సంవత్సరాల నుంచి హిందువులు తరతమ బేధాలు లేకుండా ప్రకృతిలో కాలాను గుణంగా వచ్చే మార్పులు ఋతువులకు అనుకూలంగా ప్రజల ఆరోగ్యాలను కాపాడుకునే విధంగాఆనాదే తెలిపారన్నారు. ఈరోజు మనం చెప్పుకునే సైన్స్, ఆ రోజుల్లో ఋషులు ప్రకృతిలో లభించే వనమూలికలతో హిందూ జనజీవనంలో పండుగలుగా దైనందిక జీవితంలో ఆచరించే ఆచరణ ఆచారులతో శ్రమజీవులు, కష్టజీవులు సుఖశాంతులతో గడిపే విధంగా పండుగలను మన కు అందించిన పూర్వీకులు. ప్రపంచంలోనే అత్యున్నత జీవన విధానం అయిన హిందుత్వాన్ని రక్షించి ముందు తరాలకు అందించాల్సిన అవసరం ప్రతి హిందువుకు ఉందని పాటూరీ అన్నారు. ఆధునిక పోకోడలతో సంస్కృతిని విష వలయంగా మారుతోందని, హిందువుల హిందుత్వాన్ని కుటుంబ వ్యవస్థను ఆచార వ్యవహారాలను రక్షణను విచ్ఛిన్నం చేసే విషయాన్ని యువత పెద్దలు గ్రహించి వాటిని తొలగించి మన పూర్వీకులు అందించిన ఆచార వ్యవహారాలను భక్తిశ్రద్ధలతో తూచా తప్పకుండా పాటించి కొనసాగించాల్సిందిగా ఈ సందర్భంగా అన్నా రు. భక్తిశ్రద్ధలతో భజనలతో పాటలతో ఆనందోత్సవాలతో యువత పెద్దలు మహిళలు ఎంతో శోభాయంగా కన్నుల పండుగగా తరలివచ్చిన వచ్చిన గణపతులకు వేదిక ద్వారా పుష్ప లతో

ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాల మల్లేష్, టిఆర్ఎస్ నాయకులు ఆర్ మల్లికార్జున స్వామి, మాజీ ఎంపిటిసీలు, ములంగిరి శ్రీహరి చారి బిఎస్పినాయకులు, దాత్రిక లక్ష్మణ్ సమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ప్రభు రఘురాం పటేల్ రాధాకృష్ణ గారు వెంకటేష్ ముదిరాజ్, నర్సింగ్ రజక అశోక్

ఇది తొలి అడుగు మాత్రమే వచ్చే సంవత్సరం నుండి వినాయక చవితికి ఒక నెల ముందస్తు ప్రణాళికతో అన్ని మండపాల నిర్వాహకులతో అన్ని రాజకీయ పార్టీల, సామాజిక సంస్థల హిందూ నాయకుల సమన్వయంతో గణేష్ నవరాత్రి తర్వాత ఒకే రోజు భారీ ఎత్తున గణేష్ మండపాలు నిర్వహించే సమస్త హిందూ బంధువుల ఆశీస్సులు సహకారాలతో సకల జనుల సమక్షంలో ఒకే రోజు సామూహిక గణేష్ నిమర్జన చేపట్టే కార్యయ్యన్ని చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని వెల్లడించారు. పాతూరి సుధాకర్ రెడ్డి మేడ్చల్ నగర గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు

బాలానగర్ డివిజన్ పరిధిలోని పిరోజ్గూడా శివాలయ యూత్ గణేష్ ముదిరాజ్ నెలకొల్పిన వినాయక మండపం వద్ద జరిగిన అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్లు తరు నరేంద్ర ఆచార్య పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు : అరికెపూడి పృథ్వి గాంధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సకల విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుమారుడు అరికెపూడి పృథ్వీ గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీ లో హాస్టల్ నిర్వాకుడు ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపము వద్ద పృథ్వీ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు పృథ్వి గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కుమార్, నర్సింగ్ గౌడ్, కొండలరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలోని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లోని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పలు కాలనీలలోని గణేష్ మండపలోని విగ్నేశ్వరుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా కనకదుర్గమ్మ గుడి సుమిత్రానగర్, మాధవరం నగర్ కాలనీ బి అండ్ సి బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్, దీనబంధు కాలనీ పీజేఆర్ ఫంక్షన్ హాల్, వెంకటేశ్వర్ 35 బ్లాక్, నల్ల పోచమ్మ గుడి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, రోడ్ నెంబర్ 11 వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, సంతోషి మాత టెంపుల్ వెంకటేశ్వర్ నగర్ 34 బ్లాక్ జయానగర్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భక్తులతో కలిసి వినాయకునికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులంటే చిన్నా పెద్దా అందరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు : కె.యం.ప్రతాప్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : గణపతి నవరాత్రులంటే చిన్నా పెద్దా అందరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారని, వాడవాడలా భక్తులు మంటపాలు ఏర్పాటు చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజిస్తున్నారని కె.యం.ప్రతాప్ అన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, కురుమ బస్తీలో పంచముఖి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన శ్రీ వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, శ్రీ విఘ్నేశ్రురునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి యూత్ అసోసియేషన్ సభ్యులు నార్ల కంటి విష్ణుకుమార్ కుర్మా, వై. కల్కి మూర్తి, నార్ల కంటి కిషోర్ కుమార్ కుర్మా, శ్రావణ్, అమిత్, సత్యం, నవీన్, మిశ్రా,ప్రణీత్, దినేష్, వంశీ, విష్ణువర్ధన్, అభిషేక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రీయ (వీరముష్ఠి) నూతన భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ వీరభద్రీయ (వీరముష్ఠి) మేడ్చల్ సంఘం వారు నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవానికి రావలసిందిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు ఈటెల రాజేందర్ ని ఆ ఆహ్వానించిన తెలంగాణ వీరభద్రీయ (వీరముష్ఠి) కేంద్ర సంఘ అధ్యక్షులు కాటపల్లి వీరాస్వామి , కార్యనిర్వాహక అధ్యక్షులు మిట్టపల్లి పోచయ్య , ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , మేడ్చల్ సంఘం అధ్యక్షులు మిట్టపల్లి సాయిలు , కేంద్ర సంఘం అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్) , చెవ్వ చిత్తరంజన్ మరియు మేడ్చల్ సంఘ సహ కార్యదర్శి మిట్టపల్లి సాయిలు.

# ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు

- తనను లైంగికంగా వేధించాడని, అత్యాచారం చేశాడని మహిళ ఫిర్యాదు
- జానీ మాస్టర్‌పై కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు
- కేసు నార్సింగి పోలీస్ స్టేషన్‌కు బదిలీ



రాయదుర్గం,మేజర్ న్యూస్ : ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్పై హైదరాబాద్లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసులు ఆయనపై లైంగిక ఆరోపణల కేసు చేశారు. తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఓ మహిళ రాయదుర్గం పోలీసులను ఆశ్రయించింది. జాని మాస్టర్ గత కొంతకాలంగా తన మీద లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని జానీ దగ్గర పని చేసే ఓ మహిళా కొరియోగ్రాఫర్ (21) పోలీసులకు ఫిర్యాదు చేసింది. అవుట్డోర్ షూటింగ్ కోసం చెన్నై, ముంబై, హైదరాబాద్తో సహా వివిధ నగరాల్లోవెళ్ళినప్పుడు తనపై అత్యాచారం చేసాడని, అలాగే హైదరాబాద్ నార్సింగిలోని తన నివాసంలో కూడా జానీ మాస్టర్ తనపై అనేకసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది సదరు మహిళ. మహిళ ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ను నమోదు చేసి తదుపరి విచారణ కోసం నార్సింగి పోలీసులకు కేసు బదిలీ చేయగా అతనిపై ఐపిసి సెక్షన్ 376 (రేప్), క్రిమినల్ బెదిరింపు (506) మరియు స్వచ్ఛందంగా గాయపరచడం (323)లోని క్లాజ్ (2) మరియు (ఎన్) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జాని మాస్టర్పై గతంలో కూడా పలు కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. 2015లో ఓ కాలేజిలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ స్థానిక కోర్టు జానీ మాస్టర్కు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. మరో వైపు జానీ మాస్టర్ హీరోగా రన్నర్ అనే సినిమాలో నటిస్తున్నాడు.

## రూ. 47 వేలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న నంగునూరి అశోక్‌కుమార్‌గుప్తా

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగుడ మున్సిపల్ అయ్యప్ప కాలనీలో కొలువుదీరిన శ్రీలక్ష్మిదేవి ఆండాల్ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా వినాయకుడికి స్థానిక కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ ప్రత్యేక పూజలు చేశారు. 9 రోజుల పాటు విషేశ పూజలందుకున్న వినాయకుడి లడ్డు ప్రసాదం వేలం పాట నిర్వహించారు. ఈవేలం పాటలో భారీ లడ్డును రూ. 47 వేల రుపాయలకు ఆలయ కమిటి సభ్యులు, జవహర్‌నగర్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, అంబేద్కర్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరి అశోక్‌కుమార్‌గుప్తా దక్కించుకున్నారు. పోటాపోటిగా సాగిన వేలం పాటలో పాల్గోని పోటి పడ్డారు. చివరకు నంగునూరి అశోక్‌కుమార్ పద్మావతి దంపతులు రూ. 47 వేలకు వినాయకుడి మహప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఆలయ కమిటి సభ్యులు అశోక్‌కుమార్ దంపతుకలు శాలువ కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు.



## మహ్మాద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం : ముక్తీ సాదత్ హుస్సేనీ



మౌలాలి, మేజర్ న్యూస్ : ప్రపంచానికి శాంతి సందేశం అందించిన మహనీయుడు మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని,ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ముక్తీ సాదత్ హుస్సేనీ సూచించారు. సోమవారం 'మిలాద్ ఉన్ నబీ' పురస్కరించుకుని మజీద్ ఏ బిలాల్ ఉల్ఫత్ నగర్ కమిటి అధ్యక్షుడు హబీబుద్ధీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్లాం మతాన్ని స్థాపించి జాతిని సన్మార్గంలో నడిపించిన మహ్మద్ ప్రవక్త తుది శ్వాస విడిచే వరకూ పేదల పక్షాన నిలిచారని తెలిపారు. మహ్మద్ ప్రవక్త సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపన లక్ష్యంగా ముందుకు నడిచారని చెప్పారు. మహ్మద్ ప్రవక్త ఎప్పటికి అందరి హృాఎదయాల్లో కొలువై ఉంటారన్నారు. ఈ సందర్భంగా మజీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు, మతబోధనలు చేశారు. కీర్ పూరి తదితర స్వీట్స్ పంపిణీ చేసి ముస్లీం సోదరులకు మిలాద్ ఉన్ "నబీ' పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీదు కమిటి అధ్యక్షుడు హబీబుద్ధీన్, ఇమామ్ మహ్మద్ ఇర్ఫాన్, మహ్మద్ ముక్తార్, మహ్మద్ మోయిన్, షేక్ ఇర్ఫాన్, మహ్మద్ సాక్, మహ్మద్ షరీఫ్, షౌకత్ అఫ్జలానీ, అలీముద్దీన్, అజీముద్దీన్, మహ్మద్ ఖయూమ్, మహ్మద్ షమీ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్లో రోడ్డు నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాలు) , మహిళా నాయకురాలు ర్శ్మే , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నరసింహ నాయి , కెపిహెచ్బి అధ్యక్షుడు పన్నాటీ రమేష్ నాయి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయి, ఫణీంద్ర ,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్, రామకృాఎష్ణ రెడ్డి, గిరి నాయుడు, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితుల అరెస్టు.... 8 బైక్‌ల స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పార్కింగ్ చేసిన బైక్‌లను చాకచక్యంగా తస్కరించి,తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా అంతర్‌రాష్ట్ర ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి 8 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్ .సుధీంధ్ర తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఏ.పి.కడప జిల్లాచాపాడు మండలం గుంట్‌జచిపాడు గ్రామానికి చెందిన పల్ల ధర్మ తేజా (27),కడప జిల్లా ముద్ద్యూర్ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన సిరివెల్ల గురప్ప (23)లు ఒక ముఠాను ఏర్పడి,సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకుగాను ద్విచక్రవాహనాలను తస్కరించి అధికంగా డబ్బులు సంపాదించేందుకు తగిన పథకాన్ని రచించారన్నారు. అందులో భాగంగా ఈ ముఠా బంజారహిల్స్,మధురానగర్,కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరించి,తప్పించుకుని తిరుగుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ వెస్ట్ జోన్ పోలీసులు,ఎస్.ఆర్.నగర్ పోలీసులుకల్సి అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను తమ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి 8బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,ఎస్.ఐ. అర్విండ్ గౌడ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన గణనాథుడు

కస్తూరీబానగర్ లో వినాయక లడ్డూ ధర రూ.1,12,000



మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మౌలాలి కస్తూరీబానగర్ లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని విగ్రహాన్ని ఆదివారం రాత్ర ఘనంగా నిమజ్జనం చేశారు. మండపం వద్ద ప్రతి రోజు ఒక్కో విధంగా విఘ్నేశ్వరుడిని అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజించారు. 9 వ రోజు సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టిన అనంతరం లడ్డు వేలంపాట నిర్వహించారు. గణనాథుని లడ్డూను వేలం పాటలో రూ 1,12, 000 లకు పెరిక రాంప్రసాద్ దక్కించుకున్నారు. జై జైగణేశా.. బైబై గణేశా అంటూ తీన్ మార్ నృాఎత్యాలతో భక్త జనసందోహం నడుమ వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడి విగ్రహాన్ని కాప్రా చెరువులో నిమజ్జనం చేశారు.

## లడ్డును లక్ష 11 వేలకు దక్కించుకున్న కృష్ణం రాజు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : సబ్దార్ నగర్, ఇ బ్లాక్, శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద ఆదివారం ఘనంగా అన్నదానం జరిగింది. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలొ లడ్డును దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. చివరకు కృాఎష్ణంరాజు దేవాలయం కమిటీ అధ్యక్షులు రు. లక్షా 11 వేలకు దక్కించుకునన్నారు. ఈ కార్యక్రమం లో దేవాలయం కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, సబ్దార్ నగర్, ఇ బ్లాక్ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టితో చేసే గణపతి విగ్రహం పంచభూతాల సమాహారం..



దుండిగల్ మేజర్ న్యూస్ : మట్టితో చేసే గణపతి విగ్రహం పంచభూతాల సమాహారం. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు వినాయక చతుర్ధికి మట్టి గణపతినే పూజించడం ఎంతో శుభ పరిణామం. ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇందులో భాగంగానే భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మట్టి వినాయక ప్రతిమలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అపురూప కాలనీలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ మట్టి గణేశునికి పూజలు నిర్వహించి 10 వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భగతసింగ్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఆ స్వామి వారి అన్నదాన ప్రసాదము స్వేకరించి గణననాదుని ఆశీస్సులు అందుకున్నారు.

# చెరువుల సుందరీకరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్, అంబీర్ చెరువు సుందరీకరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను జీహెచ్ఎంసి అధికారులతో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ అంబీర్ చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నాయని, చెరువు చుట్టు పక్కల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టారు. ఈ మేరకు గుర్రపు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒక వైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలిగింపు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామన్నారు. పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించవచ్చని సూచించారు. అదేవిధంగా గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని సూచించారు. చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, దేవి నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్‌లో తోడుగా సంతానలేమి సవాళ్లను అధిగమించడంలో ఫెర్టీ9 సహాయపడుతుంది

Ferty9
FERTILITY CENTER

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉమ(42), ఆమె భర్త వెంకట్, 45 (పేరు మార్చాం), సంతానం కోసం దాదాపు పదేళ్లకు పైగా వేచి చూశారు, ఆ ప్రయత్నంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. అయితే, వీరి కథ ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌లో ఆనందకరమైన మలుపు తిరిగింది. సంతానోత్పత్తికి సంబంధించిన వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ, ఉమ, వెంకట్ యొక్క సంకల్పం అచంచలంగా ఉంది. పేలవమైన అండాశయ నిల్వలు, బహుళ ఫైబ్రాయిడ్‌లు మధుమేహంతో ఉమ ఆరోగ్యం చాలా క్లిష్టంగా ఉంది. వారు అనేక ఐయుఐ లు (ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్) కలిగి ఉన్నారు. అంతేకాకుండా ఇది వరకూ ఓ క్లినిక్‌లో రెండు సార్లు ఐవిఎఫ్ ను ప్రయత్నించి విఫలం చెందారు. ఇది వారిని మానసికంగా, శారీరకంగా ఎంతో నష్టాన్ని కలిగించింది.వారి కేసు యొక్క సంక్లిష్టతలను గుర్తించి, ఫెర్టీ9లోని అనుభవజ్ఞులైన బృందం, ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్. పి.కీర్తి నేతృత్వంలో, సమగ్ర చికిత్స ప్రణాళికను రూపొందించారు. ఉమ ఫైబ్రాయిడ్‌లను తొలగించడానికి మయోమెక్టమీ చేయించుకుంది. ఆమె రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా నిర్వహించాలో సలహా ఇవ్వబడింది. ఆరు నెలల జాగ్రత్త తర్వాత, విజయవంతమైన పిండం బదిలీ ఫలితంగా 600 ఎంఎల్ యు బీటా ఎచ్సిజీ విలువతో సానుకూల గర్భ పరీక్ష జరిగింది. పిండం బదిలీ విజయవంతం అయిన తర్వాత ఉమా మూడు నెలల పాటు ఆమె గర్భం దాల్చిన సమయంలో కొనసాగుతున్న చికిత్స పర్యవేక్షణ ను నిర్ధారించడానికి ఆమె గైనకాలజిస్ట్ ను సంప్రదించింది. ఆమె గర్భం విజయవంతంగా పురోగమించింది. ఉమ ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరూ మంచి ఆరోగ్యం తో ఉన్నారు, తల్లిదండ్రులు కావాలనే వారి సుదీర్ఘమైన, కష్టతరమైన మార్గం చివకరకు ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ సహాయంతో సంతోషకరమైన ముగింపును పొందారు. "ఉమా వెంకట్‌ల ప్రయాణంలో వారి పట్టుదల చాలా గొప్పది. వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ, వారి నిరంతర సంకల్పం మా బృందం అందించే సమగ్ర సంరక్షణ విజయవంతమైన గర్భధారణకు దారితీసింది. వారి బిడ్డ వారి జీవితాల్లోకి తెచ్చిన ఆనందాన్ని చూసి మేము సంతోషిస్తున్నాము. ", అని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ పి.కీర్తి అన్నారు. ఉమా,వెంకట్‌ల ప్రయాణం ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ యొక్క నిబద్ధత నైపుణ్యాన్ని గూర్చి చెప్పే అనేక వాటికి ఉదాహరణ. ఫెర్టీ9 లో సంతానలేమి సమస్యలున్న దంపతులకు అత్యాధునికమైన సంతానోత్పత్తి చికిత్సలను అందించడానికి అంకితం చేయబడింది, తద్వారా వారు తల్లిదండ్రులు కావాలనే వారి కలలను నెరవేర్చుకోవచ్చు. ఉమ, వెంకట్‌ల బిడ్డ విజయవంతమైన జననం ఇలాంటి పోరాటాలను ఎదుర్కొంటున్న అనేకమందికి స్ఫూర్తిగా నిలుస్తుంది, ఐవిఎఫ్ తో కలిసి, సరైన మద్దతు సంరక్షణతో, తల్లిదండ్రుల కల సాకారం కాగలదని రుజువు చేస్తుంది.

# అంబరాన్నంటిన వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వినాయకుని నిమజ్జన కార్యక్రమం

- మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన పారిశ్రామికవేత్త పి ఎస్ఆర్‌కె భగవాన్ దంపతులు
- వేలంపాటలో ఐదు లక్షల 65 వేలకు లడ్డు దక్కించుకున్న అనుపమ వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వడ్డేపల్లి ఎంక్లేవ్ వద్ద కొలువుతీరి ఉన్న గణనాధుని అట్టహాసంగా సంక్షేమ సంఘం సభ్యులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కు తరలించారు. నిమజ్జనానికి ముందు మండపం వద్ద ప్రముఖ పారిశ్రామికవేత్త పి ఎస్ ఆర్ కే భగవాన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన లడ్డు వేలం



పాటలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వేలంపాటలో వడ్డేపల్లి ఎన్క్లేవ్ కు చెందిన వ్యాపారవేత్త అనుపమ వెంకటేశ్వరరావు పాల్గొని దాదాపు 5 లక్షల 65 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు వెంకటేశ్వరరావు ఇంటి వరకు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి లడ్డును ఇంటికి చేశారు. అనంతరం స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పురస్కారాలు



అనుపోజు జయశ్రీ చిత్ర కళా పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం రవీంద్ర భారతి లో జరిగింది.
:ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్



పూజ శ్రీ రామా భక్త సమాజం చౌని ఉప్పర్ గూడ బీ యాకుత్ పురా గణేశు డీ వేడుకలు ఘనం జరిగాయి.పూజలు చేసిన యువకులు
: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అన్మోల్ యమ్మీ క్రీమ్ బిస్కెట్స్‌తో గణేశుడి విగ్రహం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'అన్మోల్ యమ్మీ క్రీమ్ బిస్కెట్స్'తో ఒంగోలులో పదహారు అడుగుల గణేశుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం కోసం తొమ్మిది వేల ప్యాకెట్స్ అన్మోల్ యమ్మీ క్రీమ్ బిస్కెట్లను ఉపయోగించారు. అన్మోల్ గ్రూప్ భాగస్వామి శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్ ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా అన్మోల్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్కెటింగ్ అమన్ చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సేల్స్ టీమ్‌కు అపారమైన ఆనందాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బిస్కట్స్ తో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హ్యాపీగా ఉందన్నారు.అన్మోల్ యమ్మీ క్రీమ్ బిస్కెట్స్ ఎంతో రుచిగా ఉంటాయన్నారు. పాల రుచితో అమోఘంగా ఉంటాయని తెలిపారు. ఇది రుచిని ఆస్వాదించాలనుకునే వారికి ప్రియమైన ట్రీట్‌గా ఉంటుందన్నారు. విస్తృత శ్రేణి బిస్కెట్లు, కుకీలు, రస్కులు, చాక్లెట్లు, కేక్‌లకు ప్రసిద్ధి చెందిన అన్మోల్ ఇండస్ట్రీస్ 1994లో ప్రారంభమైందన్నారు. వినియోగదారులలో విశ్వసనీయమైన బ్రాండ్ గా పేరుగాంచిందన్నారు.

### గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలా నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రుల సందర్భంగా సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ లోని శ్రీశ్రీ నగర్, ఇంద్రనగర్ లలోని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# కమిషనర్ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియో జకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైద రాబాద్ పోలీస్ కమీ షనర్ సివి. ఆనంద్‌ను సోమ వారం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే కృష్ణారావు ఆయన చాంబర్ లో కలిశారు. వినాయంకచవితి, మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకుని శాంతి భద్రతల పరిరక్షణలో కుల మతాలకు ఎలాంటి తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంగా వ్యవహరించి ప్రజాభిమానం చూరగొనాలని సూచించారు.

# వర్టెక్స్ ప్లెసెంట్ విఘ్నేశ్వరుడి లడ్డు వేలం పాటలో లడ్డుని దక్కించుకున్న వీరూ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లోని బృందావన్ కాలనీ వర్టెక్స్ ప్లెసెంట్ గృహ సముదాయాల్లో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను రెండు లక్షల 25 వేలకు బి. ఎన్ వీరూ యాదవ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సత్కరించి, పూలమాలవేసి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామం అభివృద్ధిపై రాజకీయాలు వద్దు : వేముల యాదయ్య

## ఎవ్వరి డబ్బులు కాదు.. లోకాయుక్త కోర్టు ద్వార సాధించిన నిధులతొనే అభివృద్ధి పనులు అని వెల్లడి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. లోకయుక్త న్యాయస్థానం ద్వార సాధించిన కోటీ 75 లక్షల రూపాయల నిధులతో మాత్రమే బోరబండ సైట్ 3లోని శ్మశానవాటిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి ఏ నాయకుల బడ్జట్ ఈ అభివృద్ధికి కేటాయించలేదని పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్ష్యులు వేముల యాదయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న పీజేఆర్ టెంపుల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ నాటి ప్రజా నాయకుడు పీజేఆర్ 5 ఎకరాల స్థలం కేటాయించి 54 బస్తీల ప్రజలకు అంతిమ సంస్కారాలకు అవకాశం కల్పించారు. పీజేఆర్ కాలం చేసిన నాటి నుండి శ్మశానంలో అభివృద్ధి పనులు జరగకపోవడాన్ని గ్రహించి నాయకులకు, సంబంధిత శాఖ అధికారలకు వైకుంఠధామం అభివృద్ధిపై వినతి పత్రాలు అంజేయడం జరిగింది. ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి సంఘం ద్వార లోకయుక్త కోర్టును ఆశ్రహించాము. న్యాయస్థానం తీర్పు మేరకు కోటీ 75 లక్షల నిధులతో జీహెచ్ఎంసీ శాఖ అధికారులు శ్మశాన అభివృద్ధి పనులు ప్రారంభించారు. 5 ఎకరాల స్థలంలో ఉన్న శ్మశానంలో 54 బస్తీలకు చెందిన హిందువులకు , క్రిస్టియన్ కుటుంబ సభ్యుల అంతిమ సంస్కారాలకు ఉపయోగించడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ కొద్ది రోజుల నుండి క్రిస్టియన్ సోదరులను తప్పదోవ పట్టిస్తు మా ఇద్దరి మధ్య గొడవలు సృష్టించాడానికి అడుగులు వేయడం ఏమిటని దుయ్యబట్టారు. ఈ అభివృద్ధికి ఉపయోగిస్తున్న నిధుల విషయంలో చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను. ఎమ్మెల్యే నిధులు ఇక్కడ ఖర్చు చేసినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెప్పడానికి వెనుకాడను అని ఆయన పేర్కోన్నారు . ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు గొలుసుల ఎల్లయ్య, బి.చన్నయ్య, ముద్దంగుల శేఖర్, పి.సుబ్బయ్య, పి.మల్లయ్య, ఎం.ఎల్లయ్య, మేఘన పద్మ, వేముల వెంకటేష్ , హనుమంతు, నందు నాయక్, తిరుమలయ్య, కుమార్, నాగమ్మ, మురళి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కృష్ణా నగర్ బస్తీ ఏ బ్లాక్‌లో వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : నైన్ అఫ్ చాప్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆద్వర్యం లో కృఎష్ణా నగర్ బస్తీ ఏ బ్లాక్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం సాయంత్రం నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం ను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతి లో కోలాట కళాకారుల బృా ఎందం తో ,డప్పు వాయిద్యాల నడుమ ఉత్సాహ పూరితంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మ వారి అలంకరణ లతో నిర్వహించిన ఊరేగింపు లో భక్తులు ఆనంద పరవశంలో మునిగి తేలారు.అసోసియేషన్ అధ్యక్షుడు యూ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతరించి పోతున్న సంస్కృఎతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేకంగా కళాకారుల బృాఎందం తో ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు ప్రదీప్, దివాకర్,శివ, విఘ్నేష్, వినోద్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఓ తెలంగాణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యా సదస్సు

## ముస్లిం రాజకీయాలను తిరిగి ఊహించుకోవడం ఎలా అన్నదానిపై చర్చ

చార్మినార్, మేజర్ న్యూస్: ముస్లిం రాజకీయాలను తిరిగి ఊహించుకోవడం పేరుతో అంతర్జాతీయ విద్యా సదస్సు హైదరాబాద్లో జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పండితులు, కార్యకర్తలు, విధాన రూపకర్తల మధ్య విమర్శనాత్మకంగా ఆలోచించడం, మేధోవంతమైన ఆలోచనల మార్పిడిని వేగవంతం చేసేందుకు ఈ సదస్సును నిర్వహించారు. సమకాలీన ప్రపంచంలో ముస్లింల రాజకీయ గుర్తింపు, ప్రాతినిథ్యం, వారి కార్యక్రమాలకు సంబంధించిన సంక్లిష్టమైన, బహుముఖ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ముస్లిం సమాజాలు ఎదుర్కొంటున్న సవాళ్లు , వాటికి ఉన్న అవకాశాల గురించి సమావేశంలో ఆలోచనలు రేకెత్తించే విధంగా చర్చలు జరిపారు. ముస్లింలకు రాజకీయాల్లో మరింత న్యాయమైన, సమ్మిళిత, సమాన భవిష్యత్తు కోసం గల పటిష్టమైన మార్గాల గురించి చర్చించారు.

భారతదేశంలోని ముస్లింల రాజకీయ భవిష్యత్తును వునర్ ఊహించుకోవడం: అమీర్–ఎ–జమాత్, సదాతుల్లా హుస్సేనీ భారతదేశంలోని ముస్లిం రాజకీయాల చారిత్రక, సమకాలీన సందర్భాల గురించి లోతుగా విశ్లేషించారు. రాజకీయాల్లో ముస్లింలకు గల గుర్తింపు, ప్రాతినిథ్యం, భాగస్వామ్యానికి సంబంధించి వృఎద్ధి




చెందుతున్న విభిన్న కోణాలను పరిశీలించారు. రాజకీయాల ఆధారంగా ఇస్లాం న్యాయానికి వునాదిని అందిస్తుంది అని ఆయన తెలిపారు. 1. గుర్తింపు, స్థానంపై స్పష్టత 2. స్పష్టమైన రాజకీయ దృఎక్పథం 3. ఆచరణీయ రాజకీయ కార్యక్రమం వంటివి లేకపోవడం భారతదేశంలోని ముస్లిం సమాజపు రాజకీయ బలహీనతను తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.

# రాజేంద్రనగర్ మసీదులో రక్తదాన శిబిరం

**- చిల్కూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ హాజరు - వెల్లివిరిసిన మత సామరస్యం**



హైదరాబాద్, మేజర్ న్యూస్: మత సామరస్యం వెల్లివిరిసింది. సర్వమత సమానత్వంపై సానుకూల సందేశాన్ని పంపింది. సర్వమత సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్తూ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని మసీదు ఈ ముహమ్మద్ హుస్సేన్ వద్ద ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ ఆలయ సిబ్బందితో కలిసి వచ్చారు. ఈ శిబిరంలో హిందూ, ముస్లింలు రక్తదానం చేశారు. రాష్ట్ర ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని సమీకరించేందుకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ దాదాపు వంద యూనిట్ల రక్తం అవసరమవుతుంది. ఇక్కడ సంవత్సరానికి దాదాపు 2500 పెద్ద, 4000 చిన్న శస్త్రచికిత్సలు జరుగుతాయి. చికిత్స సమయంలో రోగులకు రక్తమార్పిడి అవసరం పడుతుంది.

# నాసిరకం చైనీస్ చిప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు

**- తెలంగాణ రవాణా శాఖ స్మార్ట్ కార్డులలో ఈ చిప్‌లు వాడకం**

**- ఈ కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలి**

**- టెండర్లలో పాల్గొనకుండా నిషేధం విధించాలి**

**- రాహత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రవాణా శాఖ స్మార్ట్ కార్డులలో నాసిరకం చైనీస్ చిప్‌లు వాడుతున్నారని, దీని వల్ల జాతీయ భద్రతకు ముప్పు తప్పదని రాహత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి హెచ్చరించారు. ఈ విషయాన్ని తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమాజిగూడలో ఉన్న హెూటల్ మెర్క్యురీలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రవాణా శాఖకు సంబంధించిన స్మార్ట్ కార్డులు పంపిణీ కలర్‌ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు ఇచ్చారన్నారు. ఈ స్మార్ట్ కార్డులు 'స్మార్ట్ కార్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్స్' (%ూజూూూ%) నిబంధనలకు అనుగుణంగా లేవన్నారు. ఈ స్మార్ట్ కార్డ్‌లతో హ్యాకింగ్, డేటా లీక్, అనధికార ప్రవేశానికి ఆస్కారం ఉందన్నారు. ఇది వినియోగదారుల గోప్యతను ప్రమాదంలో పడేసినట్టేనన్నారు. ఇది స్మార్ట్ కార్డ్ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని తగ్గిస్తుందన్నారు. అందువల్ల భారతదేశంలో డేటా సమగ్రత, భద్రత కోసం స్మార్ట్ కార్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్స్ ఆమోదిత చిప్‌ల వాడకం అత్యంత కీలకమన్నారు.



డాక్టర్ జయప్రద రామ్మూర్తి క్లాసికల్ ఫ్లూట్ కచేరి రవీంద్ర భారతి లో జరిగింది. :ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధుల నిమర్జన వేడుకలు నిర్వహాకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని బృాఎందావన్ కాలనీ దేవి అపార్ట్మెంట్ లో సోమవారం గణేషుని నిమర్జనం సంప్రదాయ బద్దంగా డప్పు,చప్పులతో నృా ఎత్యాలు చేస్తూ కాప్రా చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవి ఆపార్ట్ మెంట్ వాసులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సోమవారం మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీతో పాటు వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధులను ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం నిర్వహాకులు ముఖ్య అతిధిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మోహన్ రెడ్డి,గుమ్మడి జంపాల్ రెడ్డి,నాయకులు కైలాష్,ఉల్లెం బాలరాజు, శ్రీనివాస్,నవీన్ గౌడ్,నిసార్ అహ్మద్ గోరి,దండెం నరెందర్ తదితరులు పాల్గోన్నారు.



కళ్యాణ్ నగర్ లోని గణపతి మండపములో పూజలు చేసి అన్నదానం లో పాల్గొన్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి – అల్లాపూర్ మేజర్ న్యూస్